తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి







## రెబల్ స్టార్ కృష్ణంరాజుకు ఘనంగా నీవాళులు

**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణ కేంద్రంలో నగర పురపాలక 6 వార్డు బహదూర్ పేట కు చెందిన ప్రభాస్ ఫ్యాన్స్, ఇటీవల అనారోగ్యంతో సినీ నటుడు, మాజి ఎంపీ రెబల్ స్టార్ కృష్ణంరాజు మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుకొని ప్రభాస్ ఫ్యాన్స్ ఆలేరు మండల ఉపాధ్యక్షులు రాయపురం సుధాకర్ అధ్యర్యంలో స్థానిక రైల్వే వే గేటు ఆవరణం లో సోమవారం న వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రభాస్ ఫ్యాన్ అధ్యక్షులు రాహుల్, నీలం కార్తీక్,మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా అందిన సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



ప్రజవాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 20 ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ఇందులో రెవెన్యు శాఖ 12, మున్సిపాలిటిలు 3, ఎంపిడిఓలు సంబందించి 2 దేవాదాయ శాఖ, విద్యుత్ శాఖ, విద్యా శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యాలయంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వర్‌రావు, జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలి

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



అక్టోబర్ 16న జరిగే పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షకు సంబంధించి పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మంధిరంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్ష కేంద్రాలలో వసతి సౌకర్యాలపై ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల నిర్వాహకులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే అక్టోబర్ 16వ తేదిన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకుగాను జిల్లాలో 62 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు, వీటి ద్వారా 3645 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నట్లు తెలిపారు. 62 కే ంద్రాలకు సంబందించి 18 ప్రభుత్వ, 17 ప్రయివేట్ కలిపి మొత్తం 35 పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాల ఏర్పాటు లేనందున వెంటనే వాటిని ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ విద్యా సంస్థలకు సంబందించి అవసరమున్నచోట దాతల ద్వారా ఏర్పాటు చేసుకోవాలని, సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా పరీక్షలు సాఫిగా జరుగుతాయని, ప్రస్తుతం నిర్వహించే గ్రూప్ 1 పరీక్షనే కాకుండా ఇతర పరీక్షల నిర్వహణకు కేంద్రాలలో అన్ని వసతులు ఉండేలా చూసుకోవాలని, ముఖ్యంగా పరీక్షా కేంద్రాలలో వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడీషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, ఏసిపి వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ దేశానికి అవసరం

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున ్న సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మోడల్ దేశానికి అవసరమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం భువనగిరి శివారులోని టిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న 19 రాష్ట్రాల్లో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా తెలంగాణ రా ష్ట్రంలో అమలు చేసిన విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలేదని అభివృద్ధి జరగడంలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రంలో విద్యుత్ లోటు అధికంగా ఉందని, అలాంటి రాష్ట్రంలో తెలంగాణ సిఎం ముఖ్యమంత్రి అయిన తర్వాత 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం అన్నారు. భారత దేశం వ్యవసాయ దేశం అని, ఈ దేశంలో నిత్యవసర ధరలు పెరుగుతున్నాయని, వంట నూనె విషయంలో 30 శాతం, దేశంలో 70 శాతం ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోవడం 75 సంవత్సరాల భారతదేశంలో సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. భారతదేశం బాగుపడాలంటే జాతీయ రాజకీయాల్లో కేసిఆర్ రావాలని ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు, మాజి ముఖ్యమంత్రులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఉచిత విద్యుత్, రైతుబందు, రైతుభీమ, కళ్యాణలక్ష్మి, షాది ముభారక్, దళితబందు పథకాలను అమలు చేస్తూ దేశానికే మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కమిటి చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, జెడ్పిటిసి సుబ్బారు బీరుమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చందుపట్ల రాజేశ్వర్‌రావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు నరాల వెంకటస్వామి, ర్యాకల శ్రీనివాస్, కస్తూరి పాండు, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కళాకారులకు చేయూతనందించాలి

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



దేశ సంస్కృతికి వన్నె తెచ్చిన చేనేత, హస్త కళాకారులకు చేయూతనందించాలని ఎంపిపి కవితా రాధారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని వర్తక సంఘ భవన్‌లో కళా సంస్కృతి చేనేత హస్త కళా ప్రదర్శనశాలను ఆమె సందర్శించి మాట్లాడారు. దేశ సంస్కృతికి చేనేత వస్త్రాలు, హస్త కళలు పట్టుగొమ్మలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పోచంపల్లి వస్త్రాలు దేశంలోనే పేరుగాంచాయన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చేనేత కళాకారులు తయారు చేసి దేశం పేరును ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత హస్త కళాకారులకు చేయూతనందిస్తూ వారికి పూర్వ వైభవాన్ని తెచ్చిందన్నారు. చేనేత కార్మికులకు ఫించన్‌లు, రుణాలు, విద్యుత్ అందిస్తూ వారిని ఆత్మహత్యల నుండి కాపాడిందన్నారు. కోదాడ ప్రజలు కళా సంస్కృతి చేనేత హస్త మేళాను సందర్శించి కళాకారులకు చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కళామేళ నిర్వాహకులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

**సూర్యాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గానికి అదనపు కలెక్టర్ ఎస్ మోహన్ రావు, సూర్యాపేట నియోజకవర్గానికి ఆర్డిఓ రాజేంద్ర కుమార్, కోదాడ నియోజకవర్గానికి ఆర్డీవో కిషోర్ కుమార్, హుజూర్నగర్ నియోజకవర్గంకు ఆర్డిఓ వెంక రెడ్డి నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్,16 న జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 15,000 మందితో భారీ ర్యాలీలు నిర్వహించాలన్నారు. జరిమానా విధించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా చెట్లను నరికివేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## ప్రపంచం అంతా మునుగోడు వైపు చూస్తుంది: సునీల్ బన్సల్

**మునుగోడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మునుగోడులో ప్రతి బిడ్డ ఉప ఎన్నికలలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం ఎదురు చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జి సునీల్ బన్సల్ తెలిపారు. మునుగోడు నియోజకవర్గం బిజెపి పార్టి బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా హజరైన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇంచార్జి సునీల్ బన్సల్ కొంపల్లిలో మాట్లాడుతూ కేంద్రంలో మోడి అద్వర్యంలో రాబోయె రోజులలో తెలంగాణ సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. మునుగోడు ఉప ఎన్నిక కోసం ప్రపంచం మొత్తం ఎదురు చూస్తుందని అందుకు ప్రతి బిజెపి కార్యకర్త గెలుపు కోసం కష్టపడాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోదీ, అమిత్‌షా నాయకత్వంలో తెలంగాణపే అదర్శవంతంగా తీర్చిదద్దుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతపార్టి బూత్ స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున రూపాయి ఖర్చు లేకుండా రావడం ఎంతో అభినంద నీయమని అన్నారు. మునుగోడు ఉప ఎన్నిక భారతీయ జనతా పారీ గెలుపు మాత్రమే కాదని భారీ మోజార్టీ సాధించాలని పేరొన్నారు. ఇది ఉప ఎన్నిక కాదని తెలంగాణలో కెసిఅర్ కుటుంబ పాలనకు మునుగోడుకు మద్య జరుగుతున్న ధర్మయుద్దమన్నారు. తెలంగాణలో కేసిఅర్ ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రపంచం అంతా మునుగోడు వైపు చూస్తుందని అన్నారు. మునుగోడులో రాబోయె రోజులో జరిగే దర్మ యుద్దానికి మోడి అమిత్‌షా నాయకత్వంతో గెలుపు తద్యమన్నారు. ఇది ఒక ఉద్యమని హుజూరాబాద్‌లాగా ప్రతి భారతియ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా సమన్వయంతో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజి ఎంపి వివేక్ వెంకట్‌స్వామి మాట్లాడుతూ అమిత్ షా సమావేశం తర్వత సీఎం కేసిఅర్‌కు గుబులు పట్టిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు అందరు సీఎం కేసిఅర్ పచ్చి అబ్బదాల కోరు అని తెలిసిపోయిందన్నారు. అధికారమే లక్ష్యంగా కేసిఅర్ ప్రజలను మభ్య పెడుతున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన బుద్ధి బుబుతారని అన్నారు. లిక్కర్ స్కాంలో సీఎం కేసిఅర్ కుటుంబం ఇరుక్క పోయి జాతీయ పార్టి పెడతానని తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారని పెర్కోన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను కెసిఅర్ దుర్వినియోగం చేసిన విషయాన్ని దాటివేత చేస్తున్నారని అన్ని లెక్కలు తెలాల్సిన రోజు దగ్గరలోనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రన్ని అప్పులపాలు చేసి మరో శ్రీలంకలా తయ్యారు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్‌సి ఎస్‌టి బిసి కార్పోరేషన్‌ల నిధులు దారి మల్లించి గత ఐదు సంవత్సరాలుగా లబ్దిదారులకు మొండి చేయ్యి చూపిస్తున్నారని లబ్దిదారులే తగిన గుణపాఠం చేబుతారని హెచ్చరించారు. ఎప్పటికైనా లెక్కలు తెలాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో గంగిడి మనోహర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు గజ్జెల బాలరాజు, మడగోని నరెందర్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ దావఖానల్లో నార్మల్ డెలివరీ చేయాలి

## జిల్లా వైద్యాధికారి కోటా చలం

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



ప్రభుత్వ దవాఖానల్లో నార్మల్ డెలివరీ చేయాలని జిల్లా వైద్యాధికారి కోట చలం అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గర్భిణి వివరాలను సేకరించి వారిని ప్రభుత్వ హాస్పటల్లో కాన్పులు అయ్యే విధంగా వైద్య సిబ్బంది చర్యలు చేపట్టాలని సూచించారు 24 గంటలు ప్రజలకు వైద్య సేవలు అందేటట్లుగా సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ హార్షవర్ధన్, ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్లు మణిదీప్, సాధిక, పల్లె దావకాన డాక్టర్ బిందు, డాక్టర్ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వార్తా కథనానికి స్పందన

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని న్యూ బంజారాహిల్స్ తండా గ్రామ ఆవాసం ఎల్లప్ప కుంట తండా గ్రామంలో కొందరు బెల్ట్ షాపు మద్యం వ్యాపారులు ఖాళీ సీసాలను పాఠశాల తరగతి గది పక్కనే వేయడంతో విద్యార్థులు ఆ దుర్వాసనకు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలా... వైన్ షాపా..అనే కథనాన్ని వార్తాపత్రికల్లో ఆదివారం ప్రచురించడంతో స్పందించిన స్థానిక సర్పంచ్ దారావత్ భిక్షం నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు ఖాళీ మద్యం సీసాలను తొలగింపజేసి విద్యార్థులకు ఉన్న అసౌకర్యం తొలగించారు దీంతో గ్రామంలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## 2023లో తెలంగాణలో బీసీ పార్టి పెడతాం..

**బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**

**మునుగోడు,సెప్టెంబర్11 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే పడవ అని 2023లో మునుగోడు గడ్డ నుండి పోటీ చేస్తామని జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మునుగోడు మండల కేంద్రంలో స్థానిక సత్య ఫంక్షన్‌హల్‌లో బిసి అత్మీయ అభినందన సభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అయన హాజరయ్యారు. ఆత్మీయ అభినందన సభలో పాల్గొని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టి నుండైనా బీసి అభ్యర్థికి టిక్కెట్ ఇస్తారంటే ఇంతవరకు ఇచ్చిన దాఖాలాలు లేవని 2023లో బీసీ పార్టి పెట్టి మునుగోడు బిడ్డగా మునుగోడు గడ్డపై పోటి చేస్తానని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా బీసిల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. పోరాటంలో 1200 మంది విధ్యార్థులకు ఫిజు రీయంబర్స్మెంట్ పొందగలిగారని అన్నారు. ఢిల్లీలో 11రోజుల ధర్నాలు చేసి అలిండియా నీట్‌లో 27% బీసీల కోసం సీట్లు సాధించామని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక నియోజకవర్గ ప్రజల కోసం కాదని రాజకీయ అవసరాల కోసమే అన్నారు. మునుగోడు గడ్డమీద బీసిలు గెలుపు గుర్రాలు కావాలని టిఅర్ఎస్ ప్రభుత్వం బీసి అభ్యర్థికి టికేట్ ఇస్తే మునుగోడు గడ్డపైన బీసి నాయకులను గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టి టిక్కెట్ ఇస్తే మునుగోడు గడ్డపై బీసీ నాయకున్ని అధిక మెజార్టితో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టి అంధ్రా కోడలికి టికేట్ ఏట్లా ఇస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టి తెలంగాణ రాష్ట్రంలో 100 శాతం మునిగిపోయే పడవే అని అన్నారు. నా ఒంట్లో ప్రాణం ఉన్నంత వరకు బీసీల అభివృద్ధి కోరకు పోరాడతానని తెలిపారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మునుగోడు గడ్డమీద పుట్టిన శ్రీనివాస్‌గౌడ్ బీసీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికవ్వడం చాల సంతోషకరమని తెలిపారు. ఏ ఒక్క రాజకీయ పార్టి కూడా బీసీల గురించి అలోచించిన ధాఖాలలు లేవని అవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బీసిలంతా ఐక్యతతో ఉండి చట్టసభల్లో సీట్లు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ బీహార్ ఓబిసి అధ్యక్షులు బాబురావు, సచిన్,రాజు, లోకేష్ ముఖేష్ నందన్, బూడిద లింగయ్యాయాదవ్, పల్లె రవికుమార్, బూడిద మల్లిఖార్జున్, పానగంటి విజయ్, ఈదులకంటి కైలాస్, గుంటోజు వెంకటాచారి, తీర్వారి వెంకన్న, తిరందాస్, శ్రీను అనగంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్ డే- నేటి కార్యక్రమానికి 10 ఫిర్యాదులు

**జిల్లా ఎస్పీ శ్రీ రాజేంద్రప్రసాద్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**




ప్రజలు వారి సమస్యలపై ఫిర్యాదు చేయడానికి ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుంది. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 10 ఫిర్యాదులు వచ్చినాయి. ప్రతి ఫిర్యాదుదారునితో మాట్లాడి ఎస్పీ రాజంద్రప్రసాద్ ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు జారీ చేసినారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు, శోబాయాత్ర, నిమర్జనం కార్యక్రమాలు ప్రజలు అందరూ సామరస్యంగా నిర్వహించుకున్నారు, అందరూ కలిసి మెలిసి జరుపుకోవడం సంతోషకరం, ఈ ఉత్సవాల సందర్భంగా పోలీసు సూచనలు పాటించిన ఉత్సవ కమిటీలకు భక్తులకు, ప్రజలకు పోలీసు శాఖ తరపున ధన్యవాదాలు తెలిపినారు.

## బియ్యం సాయం చేసిన సందిల భాస్కర్ గౌడ్

**రాజపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

రాజపేట మండల కేంద్రంలోని గర్దాసు లక్ష్మి ఇటీవల మరణించగా సోమవారం టిఆర్ఎస్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. 50 కిలోల బియ్యాన్ని అందజేసే కుటుంబానికి మానసిక ధైర్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భాస్కర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## బొల్లెపల్లి వాగుపై ఉన్న బ్రిడ్జిని పునఃనిర్మించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



సామీట్‌వాగుపై ఉన్న బొల్లెపల్లి బ్రిడ్జిని పునఃనిర్మించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. బొల్లెపెల్లి వద్ద బ్రిడ్జి శిథిలావస్తకు చేరి ప్రమాదం అంచున ఉందని ఇట్టి బ్రిడ్జిని సుమారూ రూ.2 కోట్ల వ్యయంతో పునః నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చంద్రకళ వీరస్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కనకుంట్ల బాబురావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోద మల్లేశం గౌడ్, ఊదరి శంకరయ్య, ముక్కిడి బాలయ్య, గంగుల సత్తయ్య, గడ్డం యాదయ్య, ఎర్రవల నర్ససింహ, గడ్డం జంగయ్య, గుండు కృష్ణ, కనుకుంట్ల శ్రీనివాస్, పొలపాక యాదగిరి, మట్ట శ్రీనివాస్, కప్పల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



జిల్లాలో ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రు అనీల్, వనం రాజు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఈ నెల 1 నుండి 6వ తేది వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యయన యాత్రలో సమస్యలను పరిష్కరించాలంటూ కల ెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 నెలలుగా మెస్, కాస్మోటిక్ బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతూ శిథిలావస్తలో ఉన్నాయని దీని ద్వారా విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2018 సంవత్సరాలో పెంచిన మెస్, కాస్మోటిక్ చార్జీలు ఇప్పటివరకు పెంచలేదన్నారు. రోజుకు రూ.33 కేటాయించి మూడు పూటలా బోజనం అందిస్తున్నారని దీనిద్వారా విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, వేముల నాగరాజు, సందెల రాజేష్, చింతల శివ, కాసుల సురేష్, సత్తారి మనోజ్, గంగదేవి సాయి, నేహాల్, రాజబోయిన రవి, తీగుల్ల శ్రీనివాస్, విక్రం, సుర్జిత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం కార్యవర్గం ఎన్నిక

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

మండలంలోని భారతీయ జనతా యువమోర్చ మండల కార్యవర్గాన్ని సోమవారం జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సర్దార్ శ్రీకాంత్ ప్రకటించారు. మండల కార్యదర్శిగా నల్ల శ్రీకాంత్, మర్రె మల్లేశ్, సోషల్ మీడియా చైర్మన్ రాయగిరి శివ, మండల కార్యవర్గ సభ్యులుగా మేడబోయిన శ్రీకాంత్, ఎడ్ల మజార్, దొమ్మట మల్లికార్జున్, నరాల మదు, మాటూరి రాజు, నల్ల గణేష్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమలవుతుందని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.

## జిల్లా వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



జిల్లాలోని వసతి గృహాలు, గురుకుల విద్యా సంస్థల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా వైద్య శాఖ అధికారి మల్లికార్జున్‌రావును కలిసి వైఎస్ఆర్‌టిపి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా విద్యార్థులు వైరల్ జ్వరాలు, దగ్గు, జలుబు, డెంగ్యూ లాంటు వ్యాదులు ప్రభలుతున్న నేపద్యంలో జిల్లాలో ఉన్న గురుకులాల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి అవసరమైన చోట టెస్టులు నిర్వహించి తగిన వైద్యసౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా నాయకులు సాయినివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేదించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని భువనగిరి మున్సిపల్ కమీషనర్ డి.నాగిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని గంజ్ మార్కెట్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో సోమవారం 45 వ్యాపార దుకాణాలు తనిఖీ చేసి 18 మంది షాపుల్లో ప్లాస్టిక్ బ్యాగ్‌ల వాడకాన్ని గుర్తించి రూ.13,800 జరిమాన విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు, ప్రజలు, వినియోగదారులు ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగులతో పాటు క్వాలిటీ స్టాస్టిక్ బ్యాగులను వినయోగించాలన్నారు.

## బిఎస్ఏ జాతీయ అవార్డుకు ఎంపికైన నూకల అశోక యాదవ్

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



బహుజన సాహిత్య అకాడమి అందించే బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ సేవారత్న అవార్డుకు బూదాన్ పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామానికి చెందిన నూకల అశోక్ యాదవ్ ఎంపికయ్యారని జాతీయ అధ్యక్షులు నల్ల రాదకృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో ఆహ్వానపత్రాన్ని సోమవారం ఆయన అందజేశారు. ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతీ ఏట ప్రజా ఉద్యమకారులు, రచయితలు, కవులు, స్వచ్చంద సంస్థలకు ఈ అవార్డులు అందజేయనున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం నవంబర్ 11న న్యూడిల్లో జరిగే ఆలిండియా బహుజన రచయితల ఉద్యమకారుల 3వ జాతీయ సదస్సులో సేవారత్న అవార్డును ప్రధానం చేయనట్లు తెలిపారు. జాతీయ అవార్డుకు ఎంపిక కావడం పట్ల అశోక్ యాదవ్ ఆనందం వ్యక్తం చేశారు. జాతీయ అధ్యక్షులు నల్ల రాధకృష్ణకు తన పేరు సూచించిన రాష్ట్రకమిటి సభ్యులు సంపత్‌కుమార్‌కు కృతజ్ఞత తెలిపారు. నాయకులు, రచయితలు మిత్రులు అభినందించారు.

## చిలివేరు రామలింగం విగ్రహాన్ని ప్రతిష్టాపించాలి

**భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

చిలివేరు రామలింగం జీవితం మగ్గం పోగుల కళ అని ఆయన విగ్రహాన్ని భూదాన్ పోచంపల్లిలో ప్రతిష్టాపించాలని నేతా మోత రాష్ట్ర కన్వీనర్ భువనగిరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పురపాలక కేంద్రంలో నేత మోత, పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చిలివేరు రామలింగం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలివేరు రామలింగం చేనేతలో హస్త కళలో వస్త్ర కళ సృష్టికర్త, వస్త్ర బ్రహ్మ అన్నారు. మగ్గంపై దారం పోగులతో హస్త కళానైపున్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పాడన్నారు. మగ్గం కళాకారులకు పనికల్పించి చేయూతనందించాడన్నారు. అటువంటి మహనియుని విగ్రహాన్ని ప్రతిష్టాపించుకోవాలని అందుకు పద్మశాలీలంతా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ నోముల గణేష్, చేనేత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, లంబాడి హక్కుల పోరాట సమితి అధికార ప్రతినిధి చంద్రబాను నాయక్, భువనగిరి మార్కెట్ మాజి డైరెక్టర్ వడ్డెపల్లి యాదగిరి, జోగు శ్రీనివాస్, తంగళ్లపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌లే సమస్యల పరిష్కారానికి ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం

**భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

విఆర్ఏల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వంపై ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు. సోమవారం విఆర్ఏల రిలే నిరాహార దీక్షలకు హాజరై తహశీల్దార్ వీరాబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఏలకు పేస్కెల్ వెంటనే అమలు చేయాలని వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని ఉద్యోగ ప్రమోషన్‌లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు, డిజిల్, పెట్రోల్ ధరలు పెగడంతో కుటుంబాలు గడవడం ఇబ్బందిగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మదు, వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు కొమ్ము ఊశయ్య, ఖాజా మియా, మల్లేశ్, నర్సింహ, యాదగిరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామన సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించాలి

**మోత్కూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

భూమి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నైజాం నిరంకుశ రాచరిక పాలన నుండి స్వేచ్ఛ కోసం ప్రాణాలు తెగించి పోరాడిన యోధులను స్మరించుకుంటూ ఈ నెల 17న గ్రామ గ్రామాన సాయుద పోరాట వారోత్సవాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మోత్కూర్‌లో విలేకర్లతో మాట్లాడారు.

## అంగడి ఏర్పాటు కరపత్రం విడుదల

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో ప్రతీ శుక్రవారం వారాంతపు సంత ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బాలెంల త్రివేణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంగడి ఏర్పాటు కరపత్రాన్ని విడుదల చేశారు. మండలంలోని 15 గ్రామాలకు చుట్టుపక్కల దినసరి సరుకులు కూరగాయలు, పండ్లు, పశు విక్రయాలకు అంగడి లేనందున శుక్రవారం నిర్ణయించి ఈ నెల 16న అంగడి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రణదీర్‌రెడ్డి, ఎంపిటిసి బారతమ్మ, వార్డు సభ్యులు నర్సిరెడ్డి, బాల్‌రాజు, గజ్వెల్లి రవి , సుమలత, ఎంపిఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, జహంగీర్, బాబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాపాత నమోదు కేంద్రానికి స్థల పరిశీలన

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో వర్షాపాతం నమోదు చేయుటకు వర్షాపాతమాపిని ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలిన నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య నాయక్ అడ్డగూడూర్‌లో స్థల పరిశీలన చేశారు. మొదటగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థలాన్ని పరిశీలించగా అనుకూలంగా లేనందున తహశీల్దార్ కార్యాలయ పరిధిలో వర్షాపాతమాపిని ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూర్ మండల తహశీల్దార్ దశరథ నాయక్, భువనగిరి డివిజన్ ఉప గణాంక అధికారి అనీల్‌బాబు, మండల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్‌లో ప్రతిభ కనబర్చిన సాయికుమార్‌కు అభినందన సత్కారం

**మోత్కూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :**

నీట్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 12,232 ర్యాంక్‌తో ప్రతిభ చాటిన మోత్కూర్ లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో నర్సరీ నుండి 10వ తరగతి వరకు చదువుకున్న పాఠశాల విద్యార్థి పానుగుల సాయికుమార్‌కు సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనాథ్ ఆధ్వర్యంలో అభినందన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్‌కు శాలువ, జ్ఞాపికతో సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సాయికుమార్‌ను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శోభ, కృష్ణ, కోమటి మత్స్యగిరి, ఎస్.సైదులు, రవిచందర్, నర్సయ్య, సాయికుమార్‌కు అభినందనలు తెలిపారు.

## విఆర్ఏల ముందస్తు అరెస్టు

**మాద్గులపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



సమ్మెలో భాగంగా ఈనెల 13న తెలంగాణ రాష్ట్ర విఆర్ఏ జెఏసి ఇచ్చిన చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు మాద్గులపల్లి ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమవుతున్న మండల విఆర్ఏల ను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విఆర్ఏ జెఏసి ఇచ్చిన చలో అసెంబ్లీ పిలుపు మేరకు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతిభద్రతల పరిరక్షణకు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం విఆర్ఏ సంఘం మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్‌ఆలీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి 23వేల మంది విఆర్ఏలు గత 50రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోగా అరెస్టులు చేయడం సరికాదన్నారు. సమ్మె కారణంగా అందోళన చెంది రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 28మంది వీఆర్ఏలు మృతి చెందినప్పటికి ప్రభుత్వంలో స్పందన రాక పోవడం శోచనీమమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. పేస్కెల్, వారసత్వ ఉద్యోగాలు, పదోన్నతులు, తదితర డిమాండ్లను సాధించే వరకు సమ్మెను విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎలుట్ల వెంకన్న, క్రాంతి, పిట్టల తిరుమలేష్, గోలి నాగయ్య, జాకాటి నగేష్, జానమ్మ, నాగమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## కమలంలో అంతర్గత కలహాలు

**-బయటకి పొక్కకుండా జాగ్రత్త పడుతున్నా నాయకులు**
**-సీనియర్లు తెలవకుండా పార్టీ కార్యక్రమాలు**
**-అసంతృప్తితో సీనియర్లు**

**మునుగోడు రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బిజెపి నియోజకవర్గ స్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశానికి బిజెపి తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జీ సునీల్‌బన్సల్ హాజరైన విషయం అందరికి తెలిసినదే. కానీ శక్తి కేంద్రం ఇన్చార్జ్‌లకు, బూత్‌స్థాయి ముఖ్యకార్య కర్తల సమావేశానికి సీనియర్లకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా కొత్తగా వచ్చిన వారు తమ ఇష్టానుసారంగా పార్టీలో చలామణి అవుతుండడంతో సీనియర్లు అసంతృప్తితో ఉన్నట్లు సమా చారం. ఇలా జరగడానికి సీనియర్లు, జూనియర్ల మధ్య సరయిన సఖ్యత లేకపోవడమే కారణం. అంతర్గత కలహాలు ఇలాగే కొనసాగితే రాజగోపాల్‌రెడ్డి చిక్కుల్లో పడే ప్రమాదం ఉంది. పార్టీ అధిష్టానం సీనియర్లను, జూనియర్లను ఒకే తాటిపై తీసుకవచ్చి సమన్వయం చేస్తే రాజగోపాల్‌రెడ్డి గెలుపుకి సుముఖత అవుతుందని సీనియర్ల అభిప్రాయం.

## భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్

**చండూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించే చర్లగూడ, కిష్టరాయినిపెల్లి సాగునీటి ప్రాజెక్టుల భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీన శుక్రవారం ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన చేసిన శివన్నగూడెం పైలాన్ నుండి మర్రిగూడ తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జక్కలి ఐలయ్యయాదవ్ తెలిపారు. ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం అందజేసి చర్లగూడం కిష్టరాయన్‌పెల్లి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సిఎం శంకుస్థాపన పైలాన్ స్థలం నుండి మర్రిగూడ తహశీల్దార్ కార్యాలయం వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు భూ నిర్వాసితులు పాల్గొని విజయవంతంగా చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మర్రిగూడ చండూర్ మండల పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న, ఎర్రజల్ల లింగయ్య, చండూరు పట్టణ అధ్యక్షుడు నల్ల సత్యనారాయణ, రాష్ట్ర బిసిసెల్ కార్యదర్శి పగడాల లింగయ్య, సీనియర్ నాయకులు పుష్పాల యాదయ్య, అబ్బనగోని అంజయ్య, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, తోకల యాదయ్య, బూరెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో చేరికలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం దామెర గ్రామ బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 50 మంది కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలను వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, టిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులౌతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచు నారెడ్డి అండాలు సాయిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, నారెడ్డి అభినవ్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, కారింగ సతీష్ తదితరలున్నారు.

## ఘనంగా ఆంబోతుకు అంత్యక్రియలు

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



ఊరంతా ఏకమై.. తమతో మమేకమైన ఆంబోతుకు ఆ గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. హుజూర్‌నగర్‌మండలం బూరుగడ్డ గ్రామంలో వేద పండితుల సమక్షంలో వేసినటువంటి ఆంబోతు సోమవారం ఆకస్మికంగా మృతి చెందింది. మృతి చెందిన ఆంబోతును ట్రాక్టర్ ట్రక్కుపై మేళతాళాలతో గ్రామంలోని అన్ని వీధుల్లో కుంకుమ, పసుపు, గులాములు చల్లుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఇది గ్రామీణ ప్రాంతంలోని రైతు కుటుంబాలకు, పశువులకు ఉండే అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమి టి వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, బత్తిని వెంకన్న, యరగాని పూర్ణ, గువ్వల ఆంజనేయులు, గువ్వల నరేష్, యరగాని కాశయ్య, యరగాని రమేష్, కనకరాజు, నాగేందర్‌రావు, గ్రామస్థులు అధిక సంఖ్యలో అంతిమ సంస్కార యాత్రలో పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



ఈనెల 17 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్ సిపిఐ కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఊరు ఊరు, వాడ వాడలా జరుపుకోవాలని, నాటి పోరాట పటిమను నేటి తరానికి అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈనెల 13వ తేదీన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని మాజీ పార్లమెంట్ సభ్యుడు,

తెలంగాణ పోరాట యోధులు బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహం వద్ద ప్రారంభం కానున్న ఈ వారోత్సవాలు 14వ తేదీ కోదాడ కమతం రాఘవయ్య స్థూపం వద్ద, చిలుకూరులో ఉన్న దొడ్డ నర్సయ్య విగ్రహం వద్ద, 15వ తేది హుజూర్‌నగర్ దొంతిరెడ్డి శంభిరెడ్డి స్థూపం నుండి ప్రారంభం కానుందని, గరిడేపల్లి, నేరేడుచర్లలోను, 16వ తేదిచింతలపాలెం మండలకేంద్రంలో, 17వ తేది హైద్రాబాద్‌లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనున్న బహిరంగ సభ కార్యక్రమంతో ముగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి యల్లావుల రాములు అధ్యక్షత వహించగా జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పాలకూరి బాబు, కంబాల శ్రీనివాస్, ధూళిపాళ ధనుంజయనాయుడు, మండవ వెంకటేశ్వర్లు, వుస్తేల నారాయణరెడ్డి, మేకల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, ఎస్.కె.లతీఫ్, బత్తినేని హనుమంతరావు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మఠంపల్లి మండలం బాడవతండాకు చెందిన బాణోతు వెంకటేష (అభి) (25) అనే యువకుడు సోమవారం ఫ్యాన్‌కు ఉరివేసుకొని చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బాణోతువెంకటేష్ ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు వద్ద వ్యక్తిగత సహాయకుడిగా కొన్ని నెలలుగా పని చేస్తున్నాడనిసోమవారం వ్యక్తిగత కారణాలతో హుజూర్‌నగర్ పట్టణంలోని ఓజో ఫౌండేషన్ కార్యాలయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయాడన్నారు. మృతుడి పెదనాన్న కుమారుడు బాణోతు శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బజారులో నాట్లు వేసిన కాలనీ వాసులు

**తిరుమలగిరి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని సుందరయ్య కాలనీ 3వ వార్డులో ఈ మద్య కురిసిన వర్షాలకు బజార్లు మొత్తం బురదమయమై బాటసారులకు నడవడానికి ఇబ్బందులు పడుతున్న సుందరయ్యకాలనీ వాసులకు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వీధుల వెంట వరినాట్లు వేసి నిరసన తెలిపారు. సుందరయ్య కాలనీకి తక్షణమే సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, కనీస మౌలిక వసతులు కల్పించాలని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నీర్మాల యాకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మిర్యాల యాదయ్య, పడమటి గణేష్, పిట్టల మల్లేష్, లక్ష్మి, వాసవి, రామలింగయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శివలింగమునకు రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న స్వయంభు శివలింగము నకు సోమవారం సందర్భంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశేష అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కమతం సత్యనారాయణ, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజ యశర్మ, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రూ.4 లక్షలతో సిసి డ్రైనేజీ నిర్మాణ పనులు

**నేరేడుచర్లరూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల గ్రామంలో రూ.4 లక్షలతో సిసి డ్రైనేజీ నిర్మాణ పనులకు జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు సహకారంతో జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ.4 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాగంటి మాధవి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొర్రపిడత సైదులు, ప్రధాన కార్యదర్శి మిడతపల్లి శ్రీనివాస్, మత్స్యశాఖ చైర్మన్ పల్లా నాగరాజు, అంజమ్మ, రాపోలు మహేష్, ఎడవెల్లి సైదులు, కొండేటి రమేష్, అనిల్, శేఖర్, వరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డిగూడెంలో దివీస్ స్కూల్ బ్యాగుల అందజేత



**చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

చౌటుప్పల్ ప్రాంతంలో గ్రామాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం దివీస్ యజమాన్యం నిరంతరం పాటుపడుతుందని అంకిరెడ్డిగూడెం సర్పంచు ముద్దం సుమిత్ర సత్తయ్య అన్నారు. దివీస్ యాజమాన్యం అంకిరెడ్డిగూడెంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రూ.4 లక్షలతో సమకూర్చిన స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్స్, షూజ్, హార్లెక్స్ ప్యాకెట్లను సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అండాలు, ప్రధానోపాధ్యాఉలు జమదగ్ని, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన దాసరి విష్ణు-అనితల కుమారుడు వెంకటేశం అనారోగ్యంతో ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.5 వేల నగదును ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి బాధిత కుటుంబానికి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో బంగాల వెంకటేశ్వర్లు, బాలిరెడ్డి, మైసయ్య, దాసరి శివ తదితరులున్నారు.

## మందుస్తు అరెస్టులు సరైంది కాదు

**నడిగూడెం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

ఈ నెల 13న ఉపాధ్యాయులు ఛలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో ముందస్తుగా ఉపాధ్యాయులను అరెస్టు చేయడం సరైంది కాదని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పొనుగోటి కోటయ్య అన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న యుఎస్‌పిసి నాయకులను, ఉపాధ్యాయుల అడ్రస్‌లను తెలుసుకుని పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. శాంతియుతంగా సమస్యల పరిష్కారానికై ఉద్యమాలు చేస్తున్న ఉపాధ్యాయులను ముందస్తుగా అరెస్టు చేయడం ఎంత మేరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలును వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పాఠశాలల్లో పర్సన్ ఇంచార్జిలను నియమించాలని కోటయ్య డిమాండ్ చేశారు.

## సమస్యలను పరిష్కరించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని కరివిరాల, కాగితరామచంద్రాపురం గ్రామాలలో రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాయకులు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లులు అందలేదని, కొందరికి కొత్తగా ఫించన్లు మంజూరు కాలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మస్తాన్, రుద్రయ్య, రాములు, శ్రీను, గురవయ్య, రహీమ్, నాగమ్మ, వెంకటరమణ, అంజయ్య, వెంకటరెడ్డి, గురవయ్య, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా గణేష్ నిమజ్జనం

**నడిగూడెం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జనాలు శోభాయమానంగా నిర్వహించారు. ట్రాక్టర్లపై గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామ వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. నవరాత్రులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు పూజల్లో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు జరిగాయన్నారు. పలు గ్రామాల్లో సోమవారంతో వినాయక నిమజ్జనాలు పూర్తయ్యాయి. సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేశారు.

## ఐఐటి ఫలితాల్లో సీటు సాధించిన కత్తి విజయసారధి పూలే

మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన కత్తి వీరయ్య, కనకదుర్గల కుమారుడు విజయసారధి ఇటీవల వెల్లడించిన ఐఐటి ఫలితాల్లో 3532వ ర్యాంకు సాధించాడు. నిరుపేద కుటుంబంలో పుట్టిన విజయసారధి ఐఐటి ఫలితాల్లో మెరుగైన సాధించినందుకు గాను తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెరుగైన ర్యాంకు సాధించిన విజయసారధిని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎల్. శ్రీను మాదిగ, పాతకొట్ల నాగరాజు, కత్తి శ్రీను తదితరులు అభినందించారు.

## 24 వరకు ప్రవేశాలు పొందవచ్చు

**మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2022-23 విద్యాసంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు గాను ఈ నెల 24వ తేదీ వరకు ఫీజు చెల్లించి ప్రవేశాలు పొందవచ్చని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు డి. సీతారామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సంవత్సరాల ఇంటర్మీడియెట్ కోర్సు కేవలం ఒక సంవత్సరంలోనే పూర్తి చేసుకునే గొప్ప సదవకాశం కలదని తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్‌గా నారగోని శంకర్‌గౌడ్ నియామకం పట్ల హర్షం

**మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా చైర్మన్‌గా హుజూర్‌నగర్‌కు చెందిన నారగోని శంకర్‌గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు గండు అంజయ్యగౌడ్, మామిడి శ్రీను గౌడ్‌లు మాట్లాడుతూ సామాన్య కానిస్టేబుల్‌గా ఉద్యోగ భాధ్యతలు స్వీకరించిన ఆయన తనదైన శైలిలో ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తే అవరోధాలను అధిగమిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇంటిలిజెన్సీ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదవీ విరమణ పొందిన ఆయన తనకంటూ ఒక మంచి స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. అదే విధంగా జిల్లాలోని ఎన్నో కంఠ మహేశ్వరస్వామి ఆలయాలకు విగ్రహాలను ఇప్పించడంతో పాటు సాయం కోరి వచ్చిన ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయ సహకారాలు అందించారన్నారు. ఇదే విధంగా అంచెలంచెలుగా ఎదుగుతూ పది మందికి సహాయ సహకారాలు అందించి మంచి జీవనశైలిని ఏర్పర్చుకుని నిండు నూరేళ్ల సంతోషంగా జీవితం గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నారగాని వెంకయ్యగౌడ్, నారగాని వెంకన్న, కీర్తి రామస్వామిగౌడ్, కొండ రామాంజనేయులుగౌడ్, కుక్కడపు లక్ష్మయ్యగౌడ్, మామిడి గురునాథం, ఎరగాని వెంకన్నగౌడ్, గుండు నాగేశ్వరరావు, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, నారగాని వెంకన్నగౌడ్, మండవ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రజనీకాంత్ జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శి, కోదాడ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కిరాజు రజనీకాంత్ జన్మదిన వేడుకలను సోమవారం టిపిసిసి కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆవుదొడ్డి ధనమూర్తి, వంటిపులి వెంకటేష్, బషీర్, మైనార్టీ డివిజన్ అధ్యక్షుడు బాజాన్, జిల్లా కార్యదర్శులు కాంపాటి శ్రీను, పిడతల శ్రీను, పట్టణ అధ్యక్షుడు వంగవేటి రామారదవు, డేగ శ్రీధర్, గులాం ఎస్దాని, ముస్తఫా, ఖాజాగౌడ్, బాబా, ఆలీభాయ్, శోభన్‌బాబు, చామర్తి బ్రహ్మం, రామ్‌మోహన్, దాదావలీ, ప్రవీణ్, వెంకటి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

**మునుగోడు, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చొల్లేడు గ్రామంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్టాపనకు సోమవారం తెలంగాణ గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు నాగరాజు గౌడ్ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు అనంత శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమైఖ్యతా ఉత్సవాలను నిర్వహించాలి: అర్డీఓ

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు ఈనెల 16, 17, 18 తేదీల్లో తెలంగాణ జాతీయ సమైక్యతా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మిర్యాల గూడ అర్డీఓ రోహిత్‌సింగ్ అన్నారు. ఉత్సవాల నిర్వహణపై సోమవారం స్థానిక రైతువేదికలో మునిస్పల్ చైర్మన్ తిరునగరు భార్గవ్,, డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావులతో కలిసి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాల వార్డుల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిల్, సిఐలు నిగిడాల సురేష్, రాఘవేంద్ర, కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, ఎంఇఓ బాలాజీనాయక్, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, అజ్మీరా దేవిక,ఎంపిఐ శ్రీనివాస్‌రెడ్డి, అర్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిఏసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. సోమవారం పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో సీఈవో, సిబ్బందితో రుణాల రికవరీపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బంది ఎవరెవరు వారి గ్రామాల్లో ఎంత మేరకు రుణాలు రికవరీ చేశారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ పరిధిలోని గ్రామాలైనటువంటి కోదాడ, తమ్మర, తొగర్రాయి, గణపవరం, గుడిబండ, కూచిపూడి, కోమరబండ, శ్రీరంగాపురం, బాలాజినగర్ గ్రామాల రైతులు తీసుకున్నటువంటి స్వల్పకాలి, దీర్ఘకాలిక రుణాలు తమ సిబ్బందికి సకాలంలో చెల్లించి రెన్యువల్ చేసుకోవాలన్నారు. రెన్యువల్ చేసుకోకపోతే రైతులకు అధిక వడ్డీ భారం పడుతున్నందున రెన్యువల్ చేసుకుంటే కలిగి లాభాలను రైతులకు వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. సుమారు రూ. 8 కోట్ల రుణాలు రికవరీ కావాల్సి ఉన్నందున సిబ్బంది ఆయా గ్రామాల్లో

## కెసిఆర్ పాలనలో బిసిలకు తీవ్ర అన్యాయం

**మునగాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది సంవత్సరాల నుండి కూడా బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాజాగా కానిస్టేబుల్ బిసి అభ్యర్థుల రిజర్వేషన్ విషయంలో కూడా బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నా కెసిఆర్ ప్రభుత్వం, బిసి ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 55 శాతం ఉన్న బిసిలకు, బిసి అభ్యర్థులకు కటాఫ్ మార్కులు తగ్గించకపోతే త్వరలో బిసి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే ఇళ్లపై దాడులు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సతీష్, ఓర్సు గణేష్, సిద్దు, వినయ్, వంశీ, చింటూ, శ్రవణ్, మధు, సాయి శివశంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలను పరిష్కరించాలి

**చిట్యాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులును జిల్లా యువన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ ధరణి, ఇతర భూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. సామాన్యులకు సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూపని నాగరాజు, రఫీక్, లవకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార వారోత్సవాలు

**చిట్యాల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



చిట్యాల పురపాలక సంఘ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన సమతుల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి గర్భవతి, బాలింతలు పోషక విలువలు కలిగిన పాలు, పండ్లు, గ్రుడ్లు, ఆకుకూరలు, మొలకలు, రాగులు, జొన్నలు, సజ్జలు, బొప్పాయి, మునగాకు ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. బాలింతలు, గర్భిణీలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రోజా, వార్డు కౌన్సిలర్ కోనేటి కృష్ణయ్య, బెల్లి సత్తయ్య, హెల్త్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ఎఎన్ఎం సరళ, అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, షంషున్నిసాబేగం, కృష్ణవేణి, శోభారాణి, పుష్పావతి, వరమ్మ, ఆశా వర్కర్ జయమ్మ, రజిత, ఆయాలు, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడను జిల్లా చేయాలని కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మిర్యాలగూడను జిల్లా చేయాలని సోమవారం మిర్యాలగూడ జిల్లా పోరు సమితి(ఎంజెపిఎస్) అధ్వర్యంలో పట్టణంలోని అమరవీరులస్థూపం వద్ద కళ్లకు గంతలు కట్టుకొని పాటతో వినూత్నమైన నిరసన కార్యక్రమాన్ని మిర్యాలగూడ జిల్లా పోరు సమితి(ఎంజెపిఎస్) వ్యవస్థాపక చైర్మన్ జిల్లా రవి, పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎ సలీం, ఎంజెపిఎస్ కన్వీనర్ మద్ది శంకుయాదవ్ అధ్వర్యంలో చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లా ఏర్పాటుకు అనుకూలమైన మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ ఎంఎ అరీఫ్,ఎండి యూసుఫ్, కుర్ర వాల్యా, కుర్ర బాలకృష్ణ, రమావత్ భానుచందర్, సాయి, ఉబ్బపల్లి సామ్రాట్, ఒంటెపాక మనీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజీనామాతోనే జిల్లా ఏర్పాటు: ఋషికేశ్వర్‌రాజు

**మిర్యాలగూడ అర్బన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

వినతులతో కాదు ఎమ్మెల్యే రాజీనామాతోనే జిల్లా ఏర్పాటు జరుగుతుందని సామమాజికవేత్త ఋషికేశ్వర్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజీనామా ద్వారానే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఖాయని, అదిశగా రెండు రోజుల్లో అమరవీరుల స్థూపం వద్ద సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్లు ప్రకటించారు. జిల్లా సాధనకు హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ ఎమ్మెల్యేలు, ప్రజలు కలిసి వచ్చే అవకాశం లేదని పేర్కొన్నారు. కేవలం ఎమ్మెల్యే భాస్కర్‌రావు ద్వారా మాత్రమే జిల్లా ఏర్పాటు సాధ్యమవుతుంది తప్ప వినతుల ద్వారా ఒరిగేదిమి లేదన్నారు. ప్రత్యేక జిల్లా కోసం ఎమ్మెల్యే రాజీనామా కోరుతూ చేపట్టే దీక్షకు అన్ని వర్గాల ప్రజలు, సంఘాలు మద్దతు తెలిపి కలిసి రావాలన్నారు.

## గ్రామీణ రహదారులు... బాగుపడేదెన్నడో?

**పూర్తిగా దెబ్బతిన్న గ్రామీణ రహదారులు**

**నిధులు మంజూరైనా పనులు ప్రారంభించని అధికారులు**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**



మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే బిటి రహదారులు గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆ రహదారులకు ఇప్పటి వరకు కనీస మరమ్మత్తు పనులు చేపట్టలేదు. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడమమే కాక ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొందరు పలు అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నారు. మరోవైపు ధ్వంసమైన రహదారుల మరమ్మత్తు పనులకు నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు.

**ధ్వంసమైన ఆయా గ్రామాల రోడ్లు ఇవే...**



మండలంలోని గుండ్రాంపల్లి – ఏపూరు, ఏపూరు – పేరేపల్లి, గుండ్రాంపల్లి–సుంకెనపల్లి మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా వెల్లంకి గ్రామాల మీదుగా బిటి రహదారి గత ఏడాది క్రితం కురిసిన భారీ వరాషలకు ధ్వంసమయ్యాయి. సగానికి పైగా ఈ రహదారులు పూర్తిగా గుంతలు పడి కంకర కొట్టుకుపోయింది. వాహనదారులు ఈ రహదారి మీదుగానే గుండ్రాంపల్లి నుండి ఏపూరు మీదుగా పేరేపల్లి నుండి మునుగోడు, చండూరు మండలాల్లోని గ్రామాలకు వెళ్తుంటారు. ఈ రోడ్డుపై ప్రయాణించే పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటి వరకు సదరు రహదారులకు మరమ్మత్తులు చేపట్టలేదు. అంతే కాకుండా గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి నుండి వలిగొండ, రామన్నపేట, భువనగిరి, పోచంపల్లి మండలాలకు వెళ్లే ఈ బిటి రహదారి కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ వర్షాలకు గుంతలలో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పిట్టంపల్లి నుండి చిన్నకాపర్తి గ్రామాలకు వెళ్లే మట్టి రోడ్డు కొద్దిపాటి వర్షాలకే బురద గుంతలుగా మారుతున్నాయి. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు అదుపు తప్పి గాయాల పాలవుతున్నారు. బిటి రోడ్డు కంకర తేలి గుంతలు పడగా మట్టి రోడ్లు బురదమయంగా మారి ఏళ్లు గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. అధ్వాన్నంగా మారిన రోడ్లకు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

**మంజూరైన నిధులు ... చేపట్టని పనులు:**

మండలంలోని గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి వయా వెల్లంకి గ్రామం వరకు బిటి రోడ్డు మరమ్మత్తులకు రూ. 1.43 కోట్లు నిధులు, అలాగే గుండ్రాంపల్లి నుండి ఏపూరు వయా పేరేపల్ల గ్రామాల వరకు ధ్వంసమైన బిటి రహదారి మరమ్మత్తులకు రూ. 1.10 కోట్లు నిధులు ఐదు నెలల క్రితం మంజూరయ్యాయి. సదరు రహదారుల మరమ్మత్తు పనులు మాత్రం నేటికీ చేపట్టలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని మంజూరైన నిధులతో రహదారులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి: నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్**

, గుండ్రాంపల్లి



గుండ్రాంపల్లి నుండి ఏపూరు మీదుగా పేరేపల్లి, గుండ్రాంపల్లి నుండి సుంకెనపల్లి మీదుగా వెల్లంకి వెళ్లే బిటి రోడ్డు గత ఏడాది కురిసిన వర్షాలకు కంకర తేలి, గుంతలు పడి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కిందపడిపోయే పరిస్థితి ఉంది. పలువురికి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. వాహనాలు కూడా మరమ్మత్తులకు గురవుతున్నాయి. నిధులు మంజూరైనా పనులు చేపట్టడం లేదు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుని రహదారులకు మరమ్మత్తులు చేపట్టి ప్రయాణీకులు ప్రమాదాల బారిన పడకుండా చూడాలని కోరారు.

## గంగమ్మగుడి భూమిని అక్రమించారాని అర్డీఓకు ఫిర్యాదు

**యాద్గారపల్లి(మిర్యాలగూడ రూరల్), సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మండలం యాద్గారపల్లిలో గంగమ్మగుడి భూమిని అక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మిర్యాలగూడ అర్డీఓ రోహిత్‌సింగ్‌కు గ్రామస్తులు, యాదవ సంఘం ప్రజాప్రతినిధులు వినతిపత్రాన్ని అందజేశారు. రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి అక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగభవాని యాదవ సంఘం నాయకులు చిమట ఎర్రయ్యయాదవ్, బడుగుల లింగయ్యయాదవ్, ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లుతో పాటు లక్ష్మినారాయణ, గంగయ్య, జానపాటి పుల్లయ్య, పసుల వెంకన్న, చిమట అంజయ్య, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ లోపంతో..విద్యార్థుల ఇబ్బందులు: ఎస్ఎఫ్ఐ

**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**




సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా అనంతరం జిల్లా సహాయకార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. కనీస మౌళిక వసతులు లేక ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులు పలు ఇబ్బందులుపడుతున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలివ్వక విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో గురుకులాలు, కస్తూర్భాల్లో మెనూ అమలు కావడం లేదని, ప్రిన్సిపాల్, ఎఎస్‌లు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి సభ్యులు మూడావత్ జగన్‌నాయక్, వీరన్న, సుమాన్, ఉపేందర్, అకాష్, సూర్య, పవన్, కోటేష్, అరవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలు ముందస్తు అరెస్ట్..!

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



వీఆర్ఏల స్టేట్ జెఎసి కమిటి అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం పలువురు వీఆర్ఏలను స్థానిక పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పలు వురు వీఆర్ఏలు మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్ ఎల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని కోరారు. వీఆర్ఏలు అరెస్టయిన వారిలో సైదులు, భాషా, బిక్షం, రామచంద్రయ్య, బి.శ్రీను, వెంకటయ్య, చంద్రయ్య, యాకోబ్, అమీర్, సైదులు, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, వెంకటయ్య, రాములు, చాంద్‌పాషా, సరితలున్నారు.

## జేఈఈ లో ప్రతిభ చాటిన విద్యార్థినికి అభినందనలు

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**



ఆదివారం విడుదలైన అడ్వాన్స్‌డ్ 2022 సంవత్సరం జేఈఈ పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని జల్మాలకుంట తండా గ్రామానికి చెందినా ధరావత్ గోపాల్ నాయక్ లీలా బాయి దంపతుల రెండవ కుమార్తె ధరావత్ నీతి బాయి ఆల్ ఇండియాలో 944 ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరచింది దీం తో గ్రామ సర్పంచ్ ధీరావత్ రేచల్ నాగేందర్ నీతి బాయ్ ని అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తండా ప్రజలకు గర్వకారణమని ఇంకా ఎంతో ఉన్నతంగా చదివి రాబోయే రోజుల్లో మంచి పేరు ప్రతిష్టలు తీయనుకోరావాలని కోరుకుంటూ హృదయపూర్వక ధన్యవాద ములు తెలిపారు నీతి బాయికి తన తల్లిదండ్రులు గ్రామస్థులు తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడి మృతి

**బీబీనగర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**

మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, గాయకుడు, డప్పు కళాకారుడు మంద మల్లేష్ మాదిగ(49) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన బెల్లి లలితతో కలిసి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమకారులను, ప్రజల్లో చైతన్య తీసుకొవచ్చాడని పలువురు పేర్కొన్నారు. బువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, చిలకమారి గణేష్ మాదిగ, బెల్లి పద్మ, బెల్లి చంద్రశేఖర్ లు మల్లేష్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లేష్ కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు . సర్పంచ్ కడెం లతా రాజేష్, బాబు, మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్, ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీరా ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మొలగరం పాండు, చిన్న గళ్ళ అశోక్ ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నగల్ల నరేందర్ చైతన్య కళా నిలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఆరుముల్ల సుదర్శన్ , ఆడెపు ఆంజనేయులు, శ్రీనివాస్, కడెం బక్కయ్య, దేశం ముత్యాలు, శ్రీనివాస్, ఆంజనేయులు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు నివాళులు అర్పించి అంత్యక్రియలల్లో పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో పరిశోధనలను పెంపొందించడమే లక్ష్యం

**ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా**

**బీబీనగర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వైద్య విద్య రోగుల సంరక్షణ తో పాటు పరిశోధనలు పెంపొందించే లక్ష్యంతో జాతీయ ప్రాముఖ్యత కలిగిన బీబీనగర్ ఎయిమ్స్ మరో మైలురాయిని చేరుకుంటుందని ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా పేర్కొన్నారు. యాదాద్రి బువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్‌లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ సహకారంతో మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం సందర్భంగా వన్ హెల్త్ పై ఇంటరాక్టివ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్యఅతిథిగా ఎన్ఎన్ఐఏబి శాస్త్రవేత్త నాగేంద్ర ఆర్ హెగ్డే, డాక్టర్ సుకదేయో బి, బర్బుద్దే, ఐసిఏఆర్ ఎన్ఆర్‌సిఎం డైరెక్టర్ డాక్టర్ సుబీర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదడును కదిలించే ఇంటరాక్టివ్ వర్క్ షాప్ నిర్వహించారు. నేషనల్ వన్ హెల్త్ యొక్క పశు వైద్యం వైద్య దృక్పథాలపై చర్చలు, ఆహార సంబంధిత అంశాలపై చర్చ కొనసాగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ శాస్త్రవేత్త మజుందార్, సి ఎస్ ఐ ఆర్ విశిష్ట శాస్త్రవేత్తలు డాక్టర్ మోహన్ రావు, గాంధీ మెడికల్ కళాశాల మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఐ నాగమణి , సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నీరజ్ అగర్వాల్ డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) కల్నల్ ఎస్పీ అనంత్ రావు, డీన్ ఎగ్జామినేషన్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్, డీన్ రీసెర్చ్ డాక్టర్ సంగీతాసంపతంద్, డీన్ ( అకడమిక్ ) మైక్రోబయాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ నారంగ్ , ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ లక్ష్మీ జ్యోతి, అదనపు ప్రొఫెసర్, డాక్టర్ షాలం నిఖత్ షీరిన్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ శ్యామల అసోసియేట్ ప్రొఫెసర్ , డాక్టర్ రాజా డాక్టర్ సునీల్ కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రాజపేట వాసుల ఆధ్యాత్మిక పర్యటన

**రాజాపేట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

రాజపేట కు చెందిన శ్రీ రామకృష్ణ సాయి మందిరం వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సభ్యులు నిమజ్జనం అనంతరం ఆధ్యాత్మిక పర్యటన కొనసాగిస్తున్నారు. సోమవారం తమిళనాడులో పలు పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. మొదటగా శ్రీరంగం సమీపంలోని కావేరీ నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం జంబుకేశ్వర లోని జల లింగం దర్శించుకుని పూజలు చేశారు ఆలయాల ప్రాశస్త్యాన్ని అర్చకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు సమీపంలోని తంజావూర్ లోని బృహదీశ్వర్ ఆలయ సందర్శన చేసుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రాత్రి అరుణాచలం బయలుదేరారు.

## అమెరికాకు చెందినమోరిస్‌తో రాజపేట వాసులు

**యాదగిరిగుట్ట,సెప్టెంబర్12 ప్రభాతవార్త:**

రాజపేట కు చెందిన వారు తమిళనాడు లోని తంజావూరు బృహదీశ్వర్ ఆలయం వద్ద విదేశీలతో ముచ్చటించారు. అందులో భాగంగా అమెరికాకు చెందిన మోరిస్ ను కలిసి ఫోటో తీసుకున్నారు. మోరిస్ మాట్లాడుతూ మధుర మీనాక్షి అద్భుత అలయమని ఎంతో బాగుందని భారతీయ సంప్రదాయం బాగా నచిందని తెలిపారు. ఆలయాల కట్టడాలు ఆమోఘంగా ఉన్నాయన్నారు.

## కుర్రారం హైస్కూల్లో కిషోర బాలికలకు అవగాహన

**రాజాపేట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

రాజాపేట మండలం కుర్రారం హైస్కూల్లో సోమవారం కిశోర బాలికలకు రక్తహీనత పై అవగాహన తీసుకోవలసిన ఆహారం హ్యాండ్ వాష్ పై అవగాహన కల్పించడం జరిగింది.

## రాజపేటలో ఘనంగా గణనాథుని పూజ, అన్నదాన కార్యక్రమం

**డిసిసిబి చైర్మన్ గొంగిడి**

**రాజాపేట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** యాదాద్రి బువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజపేట మండల కేంద్రంలో ని వినాయక మండపం వద్ద సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డిని నిర్వాహకులు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు .యువత ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ , మండల పార్టీ సెక్రెటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్ ,టిఆర్ఎస్వి మండల యువజన మండల సంఘం అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు బెడిద వీరేశం, రేగు సిద్ధులు ,నిర్వాక యువత సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లక్ష్యమే మార్గంగా దీక్ష కొనసాగింపు

**రాజాపేట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:**

రఘునాథపురం మండలంగా ఏర్పడే ఏకైక లక్ష్యంగా దీక్ష కొనసాగుతూనే ఉంటుందని జేఏసీ హెచ్చరించింది. సోమవారం 34వ రోజు పొట్టి మర్రి వద్ద దీక్షా కేంద్రంలో జేఏసీ నాయకులు 12 గ్రామాల ప్రజలు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వంటా వార్పు నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఎంత కాలమైన వెనుకడుగు వేయమని న్యాయమైన కోర్కె అయిన రఘునాథపురం మండలం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## నూతన జూనియర్ అసిస్టెంట్లకు ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం

**సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సోమవారం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు వీఆర్వోలను మున్సిపాలిటీ శాఖకు జూనియర్ అసిస్టెంట్ గా నియమించిన వారికి సిడిఎంఏ ఆదేశానుసారం ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ను ప్రారంభించిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ ఈ సందర్భంగా మండల ఆఫీసు నుంచి పురపాలక శాఖ కు జూనియర్ అసిస్టెంట్లుగా ఎన్నికైన మీ అందరికీ ప్రత్యేక స్వాగతం తెలియజేస్తున్నాను అని అన్నారు. అధికారికంగా జవాబితరం తెలిసిన వారు మీరు రెవెన్యూ శాఖలో ఎలా మీ వంతు కృషి చేశారో అదే విధంగా మున్సిపల్ శాఖకు మీ యొక్క కృషి అవసరం ఉన్నది కావున స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి గారు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికై చేస్తున్న పనులను మీ అందరికీ తెలిసినదే అదేవిధంగా మీరు మాతో కలిసి సూర్యాపేట జిల్లా మరియు పట్టణ అభివృద్ధికై తోడ్పడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, కోదాడ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, ఈ ఈ జీడికె ప్రసాద్, డెవలప్మెంట్ ఆఫీసర్ ముకుందరావు, మేనేజర్ అలీ, మెహ్మాధికారి రమేష్ నాయక్, ఎస్సై జనార్దన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

**కట్టంగూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దుగినవెల్లి గ్రామంలో జరిగిన మైసమ్మతల్లి పండుగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా జడ్పీటిసి బలరామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. దైవభక్తి ద్వారా మనిషికి మానసిక ప్రశాంతత ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో వనం వెంకన్న, పులకరం రాంబాబు, జగదెల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## హిండీస్ ల్యాబ్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలోని హి ండీస్ ల్యాబ్ పరిశ్రమలో అనుమతులు తీసుకున్న పా ్లంటులే కాకుండా అదనపు ప్లాంటులను నిబంధనలకు విరుద్ధంగా నడుతున్నారని, ఈ పరిశ్రమలో ఇటీవల రియాక్టర్ పేలడంతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని, వెంటనే ఈ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం చైర్మన్ బైకాని నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మకు వినతిపత్రం అందజేశారు. గ్రామానికి కూతవేటు దూరంలో ఉందని, ఈ పరిశ్రమను ఇక్కడి నుండి దూర ప్రాంతాలకు తరలించాలన్నారు. పరిశ్రమలో రియాక్టర్ పేలుడుకు భాద్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పరిశ్రమ నుండి విషవాయువులు వెలువడుతుండడంతో ప్రజలు అనారోగ్య సమస్యలతో భాదపడుతున్నారని, భూమి, జల, వాయు కాలుష్యమవుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు దోటి అంజయ్య, చిర్రగోని శ్రీను, మన్నె సతీష్, గోలి అరవింద్, తాటికొండ సత్యనారాయణ, దేశబోయిన శ్రీశైలం, బైకాని లింగస్వామిలు ఉన్నారు.

## జెఈఈలో ఆదర్శ పాఠశాల విద్యార్థి ప్రతిభ

**డిండి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

డిండి మండలకేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలకు చెందిన వాంకుడావత్ పవన్ జెఈఈ ఎంట్రెన్స్ పరీక్షలలో 319వ ర్యాంకు సాధించినట్లు ఆదర్శ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కరుణాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన అందించిన వివరాల ప్రకారం కళాశాలలో జెఈఈకి సంబంధించి అన్నిరకాల పుస్తకాలను గ్రంథాలయంలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు, లెక్చరర్లు ప్రత్యేకంగా విద్యార్థిని ప్రోత్సహించినట్లు తెలిపారు.సోమవారం విద్యార్థి పవన్‌ను అభినందించి రూ.పదివేల నగదును అందజేశారు. విద్యార్థి జెఈఈకి ఎంపికకావడం తమకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థిని ప్రోత్సహించిన లెక్చరర్లు ఎం.రఘునందన్, బి.ఆంజనేయులు, జి.అంజయ్య, కె.జయంతిలను అభినందించారు. అనంతరం లెక్చరర్లు, విద్యార్థులు ప్రిన్సిపాల్ కరుణాకర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## 5,000 కోట్లు కేటాయించాలి

**కెజికేయస్ జిల్లా కార్యదర్శి బొలగాని జయ రాములు**

**రాజాపేట సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** కల్లు గీత కార్మికుల సంక్షేమం కొరకు బడ్జెట్ లో 5000 కోట్లు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలగాని జయ రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల మహాసభ నిర్వహించనైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జయ రాములు హాజరై మాట్లాడుతూ ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమి ఇవ్వాలని ఉన్న ఐదు వందల అరవై జీవోను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని వృత్తిలో ప్రమాదం ఉందని తెలిసి కూడా ప్రాణాలకు తెగించి తాటిచెట్టు ఎక్కి కల్లు తీస్తూ బ్రతుకుతున్నామని అన్నారు. ఎంతో మంది చనిపోవడం వికలాంగులు కావడం జరుగుతున్న బతుకుదెరువు కోసం ఈ వృత్తిని కొనసాగిస్తున్నారని అన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారికి పెన్షన్ నాలుగు సంవత్సరాల నుండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ రావడంలేదని ప్రమాదం జరిగిన వారికి ఇస్తున్న ఎక్స్గ్రేషియా ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతుందని మెడికల్ బోర్డు నిబంధనలు వలన ప్రమాదం జరిగిన గీత కార్మికులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇస్తామన్న ద్విచక్ర వాహనాలు ఇప్పటికీ ఆచరణలో అమలు కాలేదని దళిత బంధు లాగా మా గీతా కార్మికులకు గీతన్న బంధు ఇవ్వాలని సొసైటీకి ఐదెకరాల భూమి ఇచ్చి కల్లు అధికంగా పారే తాటి ఈత ఖర్జూర చెట్లను ఇవ్వాలని జిల్లాకు ఒక నీర మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ఏర్పాటు చేసి గౌడ యువతీయువకులకు ఉపాధి కల్పించాలని కల్లు కు మార్కెట్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దూ పటి వెంకటేష్, మండల పరిషత్ అధ్యక్షురాలు గోపగాని బా లమని యాదగిరి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు నమిలే మహేందర్ ,మండల అధ్యక్షుడు పాండవుల లక్ష్మణ్,మండల కార్యదర్శి బత్తిని సత్య నారాయణ, చిలివెరు బాలరాజు గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, బొంగొని ఉప్పలయ్య,నమిలే కేదరి, దొంకెన పాండు, బీ మాగాణి రాములు, బస్వరాజు, ఉపసర్పంచ్ జంపయ్య, బండకింది బాలరాజు, బొంగోని నర్సింలు, గడ్డం వెంకటే ష్ , గోపగని బాల నర్సయ్య, కొర కొప్పుల అంజయ్య, ప్యాట నర్సింలు, బొమ్మ కంటి శ్రీనివాస్, కళ్ళెం నర్సయ్య, భీమా గాని బిక్షపతి, అయిలి శ్రీశైలం , నమిలే పురుషోత్తం , గ్రామాల సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు. తదనంతరం నూతన కమిటీ నీ ఎన్నుకొన్నారుగౌరవ అధ్యక్షులుగా గోపగాని యాదగిరి, గౌరవ సలహాదారుగా చమ కూర గోపాల్ అధ్యక్షులుగా, పాండవుల లక్ష్మ న్, కార్యదర్శి గా బత్తి నీ సత్య నారాయణ, ఉపాధ్యక్షులుగా, దింకెన పాండు, భీమగని గోపాల్, గడ్డం వెంకటేష్, బోంగొని నర్సింలు,సహాయ కార్యదర్శి బొమ్మ గాని నర్సింలు, బొమ్మ కంటి శ్రీనివాస్,. ప్యట నర్సింలు, రంగ నరేష్, , కొరకొప్పుల ఆంజనేయులు, కళ్ళెం నర్సయ్య, గుల్లపల్లి లక్ష్మి నర్సయ్య, కోశాధికారి బొమ్మ గాని నర్సింలు, కార్యవర్గ సభ్యులుగా ఐలి శ్రీశైలం బిక్షపతి,రాజు, పాండు, సోషల్ మీడియా కన్వీనర్ గా బండ కింద బాలరాజు లను ఎన్నుకొన్నారు.

## ప్రజా వాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనవు కలెక్టర్ యస్. మోహన్ రావు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు సత్వరమే స్పందించాలని అదనపు కలెక్టర్ యస్. మోహన్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారులు భూములకు సంబందించిన వివరాలను మీ సేవ కేంద్రాలలో సరైన రీతిలో నమోదు చేసుకోవాలని సూచించారు. భూ సమస్యలపై ప్రభుత్వం మీసేవ కేంద్రాలలో నూతన మాడ్యుల్స్ పొందుపరిచిందని దానికి అనుగుణంగా రైతులు తమ కు కావలసిన రీతిలో అప్లై చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 17 దరఖాస్తులు, పింఛన్లు కై డి.ఆర్.డి.ఏ శాఖకు 6, అలాగే ఇతర శాఖలకు సంబందించిన దరఖాస్తులు 14 అందాయని మొత్తం 37 దరఖాస్తులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించినైనదని అట్టి దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఏ.ఓ రామారావు నాయక్, జిల్లా సంక్షేమ అధికారులు శంకర్, జ్యోతి పద్మ, దయానంద రాణి, శిరీష , ఏ.ఓ శ్రీదేవి, పర్యవేక్షకులు పి. సైదులు, సిబ్బంది , అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్యతా వజ్రోత్సవాలను విజయవంతం చేయాలి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



సెప్టెంబర్ 16 నుండి 18 వరకు నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిడివో బాలరాజరెడ్డి, తహసిల్దార్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారు లు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16 న దేవరకొండ దేవరకొండ నియోజకవర్గంలో నిర్వహించే వజ్రోత్సవాల ర్యాలీలో కొండమల్లేపల్లి మండలం నుండి 3వేల మంది విద్యార్థులు, ఎంపిటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు తరలి వచ్చే విధంగా చూడాలని సూచించారు. 16వ తేదిన మండల కేంద్రంలో ర్యాలీకి వెళ్ళడాని ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో పాటు 17వ తేదిన హైదరాబాద్ లో జరిగే బహిరంగసభకు మండల నుంచి ఎస్టీ వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ వార్డు సభ్యులు, జడ్పీ చైర్ పర్సన్, ఎస్టీ రైతుబంధు సమితి నాయకులు, ఎస్టీ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, మహిళ సంఘాలు, ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులు హైదరబాద్‌లో జరిగే జాతీయ పతాకావిష్కరణలో పాల్గొనేందుకు రవాణ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కుంభం శ్రీనివాస్‌గౌడ్, మైనంపాటి వెంకట్‌రెడ్డి, రమావత్ రూప్లానాయక్, వంది రుద్రమ్మ శ్రీను,రమావత్ అనితా రాములునాయక్, గడ్డం శ్రీరాములు,ఎదుళ్ల రూపతి దామోదర్‌రెడ్డి, ఏవో విజయరెడ్డి, ఎపివో రాచంద్రనాయక్, ఏపియం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్, నల్లగొండ నందు ఐదు నెలల ఫౌండేషన్ కోర్సుతోపాటు, బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి,యస్.యస్.పి కొరకు ఉచిత,వసతి,శిక్షణ కార్యాక్రమము 100మంది అభ్యర్థులకు నిర్వహించబడునని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల స్టడీ సర్కిల్ హనరరీ డైరెక్టర్ పడిదల నవీన్‌కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన నల్లగొండలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అర్హులైన డిగ్రీ కలిగిన పేద పూర్తి చేసిన యస్ పి యస్ టి, బిసి, మైనారిటీ అభ్యర్థుల నుండి టిఎస్‌స్టడీసర్కిల్.కో.ఇన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు.

ఆన్ లైన్ దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ సెప్టెంబర్ 24అని, ప్రవేశ పరీక్ష జనరల్ స్టడీస్ నుండి సుమారుగా 55 మరియు జనరల్ అబిలిటీస్ నుండి సుమారుగా 45 మార్కులు అడగబడునని, ప్రశ్న పత్రం ఇంగ్లీష్ , తెలుగు మాధ్యామంలో ఉండును. ప్రవేశ పరీక్షా తేదీ అక్టోబర్ 2న ఉదయం 11.00 ల నుండి మధ్యాహ్నం 1.00 ల వరకు నల్లగొండలో నిర్వహించబడునని,సంబంధిత హాల్ టికెట్ కొరకు పై వెబ్సైట్ యందు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈశిక్షణ కార్యా క్రమము తేదీ. అక్టోబర్ 19వ తేదీ నుంచి మార్చి 18వ తేదీవరకు నిర్వహించబడుతుందన్నారు. ఇతర వివరముల కొరకు ఫోన్ నెం. 8465035932, 9603167257 మరియు 9010895239 ను సంప్రదించఆలని ఆయన కోరారు.

## వీరస్వామి కుటుంబానికి పెద్దిఫౌండేషన్ విరాళం

**కట్టంగూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన కానుగు వీరస్వామి అనే నిరుపేద మృతిచెందడంతో సోమవారం పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ.ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది బాలనరి ్సంహగౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను తమవంతుగా ఆదుకోవడమే పెద్ది ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తండు నాగయ్యగౌడ్, గోగు సైదులు, గాదగోని నాగరాజు, చిలకమర్రి మధు, అంతటి సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ రఘునందన్



**నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం అందించాలి**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

గురుకుల పాఠశాలలో చదివి విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన భోజనం అందజేయాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘునందన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని గర్యానాయక్ తండా గ్రామపంచాయతీలో ఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదర్థాలను, బియ్యాన్ని తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు అపోన నాణ్యత ఆహార నిల్వల నిర్వహణ చాలా ప్రధాన మైనవన్నారు.వంటశాల, స్టోర్‌రూమ్స్ సైతం పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చేసుకోవాలని సూచించారు. గురుకులాలకు, వసతి గృహాలకు,విద్య సంస్థలకు ఆహారం కోసం సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యతయుతంగా ఉండడమే కాకుండా నిల్వల నిర్వహణ పరిశుభ్రం గా ఉంచాలన్నారు. స్టోర్ రూమ్స్ దుర్గంధం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆయన వెంట గురుకుల పాఠశాల ప్రిన్సాల్ ఇంద్రవతి, వంట నిర్వహకులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్త నాయుడమ్మ అశయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 12:** ప్రపంచ ప్రఖ్యాత రసాయన శాస్త్రవేత్త యలవర్తి నాయుడమ్మ అశయాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అకురాతి అమృతయ్య అన్నారు. సోమవారం పాఠశాలలో నాయుడమ్మ శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామన్య రైతు కుటుంబంలో పుట్టి నాయుడమ్మ అంచెలంచెలుగా స్వశక్తితో చదివి భారతదేశం గర్వించదగ్గ అనసమాన ప్రతిభావంతులుగా, మేదావిగా శాస్త్రవేత్తగా తోళ్ల పరిశ్రమల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నాయుడమ్మ అశయాలను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, వడ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కొరేపాక చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## అనాధశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 12:** తెలంగాణ ఉద్యమ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులరాలు వర్ర వంగాభవాని జన్మదినం సందర్భంగా సోమవారం హాలియాలోని అక్షర కిరణం మానసిక వికలాంగుల అనాధశ్రమంలో అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి తెలంగాణ బలిదాన ఉద్యమకారుడు హాలియా మున్సిపాలిటీ టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్రా వెంకట్‌రెడ్డి గంగాభవాని దంపతులు చిన్నారులత కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్, రావులపాటి ఎల్లయ్య, షేక్ హుస్సేన్, షేక్ రమేష్, అర్జ్ నరేష్, జిమ్ శివ, కంపసాటి సైదులు, కత్తి భాస్కర్‌రెడ్డి, రోజా, సరస్వతి, సమత, చరిత తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణలో దూసుకుపోతున్న షీటీమ్స్

**ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం**

**నల్లగొండటౌన్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**



మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరి పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో షి టీమ్ బృందాలు మహిళల భద్రత కొరకు అను నిత్యం నిఘా పెడుతూ పని చేస్తున్నాయని, సిఐ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ప్రతిసబ్ డివిజన్‌లో ఒక షి టీమ్ బృందాలు ఏర్పాటు చేసి కళాశాలలు,పాఠశాలల బస్ స్టాండ్ లలో రద్దీగల ప్రదేశాలలో నిఘా పెడుతూ,విద్యార్థి నులకు,మహిళాల భద్రతపైన ఆకతాయిలపట్ల సామాజిక మద్యమాల పట్ల పాఠశాలలు, కళాశాలలో పోలీస్ కళా బృందం చేత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సామాజిక మధ్యమాల పట్ల విద్యార్థినులు మహిళలు జాగ్రత్త గా ఉండాలని,మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎస్పీ వెల్లడించారు.పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు పటిష్టమైన నిఘా షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని, విద్యార్థునులకు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎవరైన ఆకతాయిలు వేదింపులకు గురి చేస్తే డయల్ 100 గానీ, షి టీమ్ నెంబర్ - 99633 93970 గానీ సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## మానసిక వికలాంగ కేంద్రంలో అన్నదానం

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 12 ప్రభతవార్త**

వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో చీదెళ్ల సురేష్ కుమార్తె చైత్రశ్రీ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలోని విద్యార్థులకు అన్నదానం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు ఝాన్సీలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్ శ్రీరంగం లక్ష్మణ్, జాయింట్ సెక్రటరీ చీదెళ్ల కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు ఆదారపు మధుసూదన్‌రావు, నాగుబండి పురుషోత్తం, సేకు శ్రీనివాసరావు, పైడిమర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి



**- రోళ్లకల్లు గ్రామంలో విషాదఛాయలు**

చింతపల్లి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

బంధువు దశ దినకర్మకు హాజరై తిరుగు ప్రయాణంలో భార్యభర్తలు ఇరువురు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాతపడిన సంఘటన చింతపల్లి మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంపి.పల్లి మండల పరిధిలోని రోళ్లపల్లి గ్రామానికి చెందిన వీరమనేని లక్ష్మణ్‌రావు(40), భార్య కవిత(38)లు కలిసి సోమవారం చింతపల్లి మండలపరిధిలోని గడియగౌరారం గ్రామంలో తమ బంధువు చనిపోవడంతో దశదిన కర్మ కార్యక్రమానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో హైద్రాబాద్ -నాగార్జునసాగర్ రహదారిపై తీదేడు గ్రామ సమీపంలోని దేన్యతండాలో మల్లేపల్లి- హైద్రాబాద్ వైపు వెళుతున్న కారు చింతపల్లి నుండి మల్లేపల్లి వైపు స్కూటిపై లక్ష్మణ్‌రా వు దంపతులు వెళుతుండగా స్కూటిని కారు బలంగా ఢీ కొట్టడంతో ఇరువురు దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న చింతపల్లి పోలీసులు స్థానికుల సమాచారం మేరకు ఇరువురు భార్యభర్తలను ఆస్ప త్రికి తరలిస్తుండగా, లక్ష్మణరావు తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక క్కడే మృతి చెందారు. భార్య కవి త కూడా స్పృహ కోల్పోవడంతో హైద్రాబాద్‌కు తరలించగా కవిత కూడా మృతి చెందింది. భార్య భర్తలు విగత జీవులుగా పడిపోవడంతో చూపరులను ఎంతగానో దిగ్భ్రాంతికి గురి చేసింది. వీరికి ఇరువురు కుమారులు ఉన్నట్లు సమాచారం. మృతుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఇరువురు దంపతులు కర్మ కార్యానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకోవడంతో రోళ్లకల్లు గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఇరువురి పిల్లలు చిన్నారులు కావడంతో వారి రోదనలు ఆపడం ఎవరి తరమూ కాలేదు.

## 51 గోవులు పట్టివేత

**మునుగోడు, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

అక్రమంగా కబేళాకు తరలిస్తున్న 51 గోవులను పట్టుకుని జియాగూడ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం నుండి హైద్రాబాద్‌కు మునుగోడు మీదుగా కబేళాకు తరలిస్తున్న గోవులను సోమవారం పట్టుకుని నిందితులు భూపతి, మోహన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.